

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 331 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 10-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు




## ఫాంహౌస్‌లోనే కుట్ర..

### ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉసిగొల్పారు: సీఎం రేవంత్ రెడ్డి - ఉన్మాదంతో వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులు - జాయింట్ కమిషనర్ విజయ్‌కుమార్‌కు బాధ్యతలు - శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వన్‌నేషన్):** శాసనసభలో ప్రజా సమస్యలపై చర్చించాలనుకున్న ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కుట్ర జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఆధ్వర్యంలో పన్నిన కుట్రలో భాగంగానే.. బీఆర్ఎస్ సభ్యులు అధికారులపై దాడులు చేయడంతోపాటు శాసనసభ స్పీకర్‌ను, ఆయన తల్లిని అవమానపరిచారని తెలిపారు. సభాపతికి జరిగిన అవమానంపై డప్పు దరువు ద్వారా నిరసన తెలిపేందుకు వెళ్లిన దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామిక వాదులపైనా దాడులు చేశారని మండిపడ్డారు. పైగా, దళితులు తిరిగిన నేలను శుద్ధి చేసి.. తీవ్రమైన నేరానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వరుస ఘటనలు చూస్తుంటే పథకం ప్రకారమే జరిగినట్లు కనిపిస్తోందన్నారు. ఈ అన్ని ఘటనలపై ఇప్పటికే కేసులు నమోదయ్యాయని, ఈ కేసుల దర్యాప్తు బాధ్యతలను హైదరాబాద్ జాయింట్ కమిషనర్ విజయకుమార్‌కు అప్పగిస్తున్నామని చెప్పారు. బుధవారం స్పీకర్‌పై బీఆర్ఎస్ సభ్యుల దూషణలపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటే దేశంలో కోట్లాది మంది ప్రజలకు, తాడిత, పీడిత వర్గాలకు ఒక విశ్వాసం, భరోసా అని అన్నారు. వివిధ సమూహాల కలయిక అయిన భారతదేశంలో దళితులు, మహిళలు, ఆదివాసీల గౌరవాన్ని నిలబెట్టేలా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగా నడుస్తున్న ప్రజాస్వామ్య వ్యవస్థ మనదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని అడిగేవారు.. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో

3లో



## 16 లక్షల ఎకరాలకు విముక్తి

### వైసీపీ ప్రభుత్వం ప్రజల భూములు కాజేయాలనుకుంది: సీఎం చంద్రబాబు - కూటమి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేశాం - కోనసీమ జిల్లాలో 56.37 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించాం - 'మీ భూమి-మీ హక్కు' సభలో సీఎం వెల్లడి

**అమలాపురం, సెప్టెంబర్ 9 (వన్‌నేషన్):** కూటమి ప్రభుత్వం వచ్చాక 22ఏ జాబితా నుంచి 16 లక్షల ఎకరాల భూములను తొలగించినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. మీ భూమిపై మీకు హక్కు కల్పించేందుకు పనిచేస్తున్నామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రికార్డులను తారుమారు చేసి ధ్వంసం చేశారని..ల్యాండ్ టైట్లింగ్ యాక్టు తెచ్చి ప్రజల భూములను కాజేసే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అందుకే తాను అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేశానని ప్రకటించారు.

బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం మాచవరంలో మీభూమి-మీహక్కు సభలో ఆయన పాల్గొన్నారు. కె.పెదపూడి, చిరతపూడి గ్రామాలకు చెందిన 1790 మంది రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో గంటా 45 నిమిషాలు మాట్లాడారు. 'పూర్వీకులు ఇచ్చిన భూములకు చెందిన పట్టాదార్ పాస్‌పుస్తకాలపై గత పాలకులు వారి ఫొటోలు వేసుకున్నారు. సర్వే రాళ్లపై బొమ్మల పిచ్చి ఏమిటో అర్థం కాలేదు. ఇష్టంలేని వ్యక్తుల భూములను, ఆస్తులను 22ఏ జాబితాలో పెట్టేసి ఇబ్బందులు పెట్టారు. అందుకే పటిష్ఠంగా రీసర్వే చేసి ఎక్కడా అవకతవకలు లేకుండా రాజముద్రతో కూడిన హైసెక్యూరిటీ పాస్‌పుస్తకాలు జారీ చేస్తున్నాం.

## తాతా మధు, నవీన్‌రెడ్డిపై మండలి ఎథిక్స్ కమిటీ విచారణ షురూ

### - అధికారులకు కమిటీ చైర్మన్ - మహేశ్‌కుమార్ గౌడ్ సూచన



**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (వన్‌నేషన్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డిలపై చర్యలకు సంబంధించి శాసనమండలి ఎథిక్స్ కమిటీ విచారణను ప్రారంభించింది. చైర్మన్ మహేశ్ గౌడ్ అధ్యక్షతన మండలి కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నాడు కమిటీ సమావేశమైంది. ఈ భేటీలో కమిటీ సభ్యులు దేశపతి శ్రీనివాస్ (బీఆర్ఎస్), నెల్లికంటి సత్యం (సీపీఐ), శాసనమండలి కార్యదర్శి నర్సింహాచారి, డిప్యూటీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. మరో ఇద్దరు సభ్యులు కూచికుళ్ల దామోదర్ రెడ్డి, సీహెచ్ అంజిరెడ్డి హాజరు కాలేకపోయారు. తాతా మధు, నవీన్ రెడ్డిలపై చర్యలకు సంబంధించి శాసనసభ మంగళవారం ఆమోదించిన తీర్మానాన్ని, వారిద్దరిపై కాంగ్రెస్ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదులు, ఆధారాలను కమిటీ పరిశీలించింది. అయితే ఈ సమావేశంలో దేశపతి

3లో

## ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్‌పై భారత్ ఫోకస్..

### మోదీ-పుతిన్ భేటీలో కీలక చర్చలు..



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (వన్‌నేషన్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఈ నెల 11న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక భేటీ జరగనుంది. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో జరగనున్న ఈ సమావేశంలో రక్షణ, వాణిజ్యం, ఇంధనం, అణుశక్తి, సాంకేతిక సహకారంపై చర్చలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రక్షణ రంగంలో ఎస్-400, ఎస్‌యు-57, బ్రహ్మోస్ కొనుగోళ్లపై భారత్ కీలక చర్చలు జరపనున్నట్టు సమాచారం. భారత్-రష్యా రక్షణ సహకారంలో ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థ కీలకమైనది. భారత్ గతంలో రష్యాతో ఐదు ఎస్-400 వ్యవస్థల కోసం ఒప్పందం చేసుకుంది. వాటిల్లో మూడింటిని ఇప్పటికే రష్యా నుంచి డెలివరీ తీసుకుంది. మిగిలిన రెండింటినీ ఈ ఏడాది చివర్లో అందుకోవాల్సి ఉంది. వాటి గురించి, భవిష్యత్ రక్షణ అవసరాల గురించి కూడా మోదీ-పుతిన్ చర్చించే అవకాశం ఉంది.




# పార్కింగ్ నిబంధనలు గాలికి....రోడ్డుపైనే వాహనాలతో ట్రాఫిక్‌కు అంతరాయం

## పర్మిట్ రూమ్‌లలో కనీస సౌకర్యాల కొరత పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు...?




**యాదాద్రిజిల్లా: రామన్నపేట సెప్టెంబర్ 09, (వన్ నేషన్):** రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న వైన్ షాపుల యాజమాన్యాలు నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి.లైసెన్స్ నిబంధనల ప్రకారం వినియోగదారులకు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సి ఉండగా,ఆ నిబంధనలను గాలికి వదిలేశారు.మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న వైన్ షాపుల ముందు పార్కింగ్ స్థలం లేకపోవడంతో మద్యం కొనుగోలుకు వచ్చే వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపైనే అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు.దీంతో ప్రధాన రహదారిపై నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు,మహిళలు,వృద్ధులు తీవ్రఇబ్బందులు, ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలకు కూడా ఆస్కారం ఏర్పడుతోంది.పర్మిట్ రూమ్‌ల పేరుతో సెట్టింగ్‌ల దందా....వైన్ షాపులకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూమ్‌లలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నిబంధనల ప్రకారం పర్మిట్ రూమ్‌లలో తాగునీటి సౌకర్యం,టాయిలెట్స్, మరుగుదొడ్లు,వెంటిలేషన్ తప్పనిసరిగా ఉండాలి.కానీ ఇక్కడ పరిస్థితి దారుణంగా ఉంది.మరుగుదొడ్లు లేకపోవడంతో వినియోగదారులు బహిరంగ ప్రదేశాలను వాడుతూ,పరిసరాలను దుర్గంధభరితంగా మారుస్తున్నారు.అంతేకాకుండా కొన్ని వైన్ షాపుల్లో సిండికేట్ గా ఏర్పడి నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేని చోట్ల బెల్టు షాపులు,అక్రమ పర్మిట్ రూమ్‌లను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు వాటర్ బాటిల్స్,గ్లాసులు విక్రయిస్తున్నా పట్టించుకునే వారు లేరని ఆరోపణలు వినియోగదారుల నుంచి వస్తున్నాయి.ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి,మండల కేంద్రంలోని వైన్ షాపులను తనిఖీ చేసి,పార్కింగ్ నిబంధనలు పాటించని, కనీసం టాయిలెట్స్, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించని వైన్ షాపుల లైసెన్సులను రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు



**కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (వన్‌నేషన్):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, బాలానగర్ ఏసీపీ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుకట్పల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింధి పుష్పారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పీ. నాగిరెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పులి శివకుమార్ గౌడ్, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్, డీసీసీ అధికార ప్రతినిధి ఏ. మధుమోహన్, కుకట్పల్లి డివిజన్ ప్రెసిడెంట్, ప్రెసిడెంట్ కావేటి నాగార్జున , యువజన కాంగ్రెస్ నాయకుడు కిట్టూ, సత్యపాల్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వంతో ఆర్థిక సహాయం అందించిన మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 9 MD యూసుఫ్ (వన్ నేషన్):** పెద్దకడబూరు (మండలం) జాలవడి గ్రామానికి చెందిన కురువ లక్ష్మన్న తాయమ్మ దంపతులకు చెందిన కురువ వీరేష్ రెండవ కుమారుడు. వీరేసుకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరేష్ వారం రోజుల కిందట అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. వీరేష్ కొంతకాలంగా డ్రైవర్ గా పనిచేసేవాడు విషయం తెలుసుకున్న మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ తరపున కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ ఆర్థికంగా 20000/-వేల రూపాయలను అందజేశారు.

# పోషణ మాసం విజయవంతం చేయాలి





**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 9 MD యూసుఫ్ (వన్ నేషన్):** మన అంగన్వాడి-మన బాధ్యత--ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు పోషణ్ మహా-కార్యక్రమం విజయవంతంగా జరపాలని ICDS సూపర్వైజర్ గురు శేఖరమ్మ ఈరోజు నాగలదిన్నె గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ ఆరోగ్యం చిన్నారులు ఎదుగుదల గర్భిణీలు బాలింతల ఆరోగ్యం పై ప్రజలను చైతన్యల్ని చేయాలన్నారు ప్రతి ఒక్క కుటుంబానికి పోసిన సందేశం చేరువయ్యేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ గురు శేఖరమ్మ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ సిగ్గు చేటు...

**- ప్రజల పక్షాన సమస్యలు లేవనెత్తే అవకాశం లేకుండా చేయడం హేయమైన చర్య - 420 హామీలు నెరవేర్చే వరకు...22A జాబితా నుంచి ప్రజల భూములను తొలగించే వరకు పోరాడుతాం: కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలను, ఆరు గ్యారంటీలను ఆశ చూపి అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చి వెయ్యి రోజులైనా పూర్తి చేయకపోవడాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ శాసన సభ్యులను సస్పెండ్ చేయడం సిగ్గు చేటు. అలవి కాని హామీలతో ప్రజలను మోసం చేయడమే కాకుండా హామీలను నెరవేర్చాలని పట్టు పట్టిన ప్రతిపక్షాల పార్టీ శాసన సభ్యులను మొదటి రోజు సభలోకి రాకుండా అడ్డుకున్నారు. మరుసటి రోజు తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ చావును కోరుతూ ఏకంగా షాద్ నగర్ కాంగ్రెస్ ఏమ్మెల్యే చేత ప్రకటన చేపించి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంపైకి కాంగ్రెస్ నాయకులను ఉసిగొలిపి రాక్షసానందం పొందారు. మూడో రోజైనా ప్రజా సమస్యలపై చర్చిస్తారని, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న 22A సమస్యలపై చర్చించేందుకు వెళితే ఏకంగా సభ నుంచి సస్పెండ్ చేశారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అరాచకాన్ని సృష్టిస్తూ ప్రజల సమస్యలు సభ దృష్టికి రాకుండా ఏకపక్షంగా హక్కులను హరిస్తుంది. రాజ్యాంగ హక్కులను కూడా కాలరాస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పతనం మొదలైంది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు. ప్రజల కోసం పోరాడుతాం. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిత్యం ప్రభుత్వ వైఖరిని ఎండగడతాం. ఒక్కటైనా బీజేపీ, కాంగ్రెస్ దేశంలో ఒకరిపై ఒకరు పోరాడుతూ రాష్ట్రంలో మాత్రం బీజేపీ కాంగ్రెస్ పార్టీలు లోపాయకారి ఒప్పందంతో బి ఆర్ ఎస్ పార్టీని టార్గెట్ చేస్తున్నాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బీజేపీ ప్రభుత్వంతో అంటకాగుతూ బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గు చేటు. రెండు పార్టీలు ఒక్కటై బీఆర్ఎస్ పార్టీ శాసన సభ్యులను సస్పెండ్ చేసి ఇద్దరు కలిసి సభలో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా అడ్డుకుంటున్నాయి. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు తప్పకుండా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం చెపుతారు.

### సభలో లేనివారిని కూడా సస్పెండు ఎలా చేస్తారు...

బుధవారం సభకు రాని బీఆర్ఎస్ శాసన సభ్యులను కూడా సస్పెండు చేయడం విడ్డూరంగా ఉంది. అసలు సభను నిర్వహిస్తుంది కాంగ్రెస్ పార్టీనా కాంగ్రెస్ ప్రభుత్వమా లేక స్పీకర్ రే సభను నడుపుతున్నారా అనే అనుమానం కలుగుతోంది. సభకు రాకున్నా కూడా సభ లోని సభ్యులతో పాటు సభలో లేని సభ్యులని కూడా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం ద్వారా రాష్ట్రంలో గుడ్డి దర్బార్ నడుస్తుందనేది రుజువయ్యింది అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫేక్ మార్ఫింగ్,ఏఐ జనరేటెడ్ చిత్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**



**ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 09 (వన్ నేషన్):** బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా,వివిధ డిజిటల్ వేదికల్లో మార్ఫింగ్ చేసిన తప్పుడు మరియు ఏఐ ద్వారా రూపొందించిన చిత్రాలు,దుష్ప్రచార కంటెంట్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,బండారు లక్ష్మారెడ్డి, పల్ల రాజేశ్వర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ మధుసూదన్ చారి ఈ మేరకు తెలంగాణ డీజీపీకి మహేష్ మురళీధర్ భగవత్ ఐ.పి.ఎస్ & డి.జి.పి కి బీఆర్ఎస్ శాసనసభాపక్షం తరపున ఫిర్యాదు అందజేశారు.రెండు రోజుల క్రితం తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులపై జరిగిన దాడి, దురుసు ప్రవర్తన ఘటనల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కావాలనే ఫేక్ డిజిటల్ కంటెంట్‌ను సృష్టించి ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫేక్/ఏఐ జనరేటెడ్ చిత్రాలను నిజమైనవిగా చూపిస్తూ ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందడంతో పాటు ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రతిష్టకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ శాసనసభా పక్షం పేర్కొంది.సైబర్ క్రైమ్ విభాగం వెంటనే ఫేక్,మార్ఫింగ్,ఏఐ జనరేటెడ్ చిత్రాలు పోస్టులను గుర్తించి దర్యాప్తు చేయాలి.వాటిని రూపొందించి అప్‌లోడ్ చేసి ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించాలి.చిత్రాలపై సాంకేతిక ఫోరెన్సిక్ దర్యాప్తు నిర్వహించాలి.సైబర్ క్రైమ్, పరువునష్టం,తప్పుడు సమాచార ప్రచారం తదితర వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి.సంబంధిత డిజిటల్ ఆధారాలు,అకౌంట్ వివరాలు, యు.ఆర్.ఎల్లు, టైమ్ స్టాంప్‌లు, మెటాడేటాను భద్రపరచాలి.తప్పుడు మార్ఫింగ్ కంటెంట్ వ్యాప్తిని అడ్డుకుని ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాలి.రాజకీయ భేదాలు ఉన్నాయనే కారణంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులపై కల్పిత డిజిటల్ కంటెంట్‌ను తయారు చేసి ప్రచారం చేయడం సమర్థనీయం కాదని బీఆర్ఎస్ శాసనసభాపక్షం స్పష్టం చేసింది.అలాగే అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలో పోలీసుల వైఖరిపై, అలాగే సంబంధిత కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో కోరారు.ఈ మొత్తం వ్యవహారంపై నిష్పక్షపాతంగా, అత్యవసరంగా దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు.

# పెండింగ్ డిఏలు, పిఆర్సిని ప్రకటించాలి



**గుండాల, సెప్టెంబర్ 9(వన్ నేషన్):** గుండాల మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ అభియాన్ ను తెలంగాణప్రాంత ఉపాధ్యాయ సంఘంరాష్ట్ర మన పాఠశాల మనదేవాలయం కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాశ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి అన్ని డిఏలను ప్రకటించాలని పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుండాల తపస్ మండల అధ్యక్షులు రామకృష్ణ టీచర్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అంబర్ పేట్, సెప్టెంబర్ 9 (వన్ నేషన్) :** పద్మశాలి సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. సంఘం కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మూడు సంవత్సరాల కోసం ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు, గౌరవ అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్, సలహాదారులు డాక్టర్ మార్త రమేష్, డాక్టర్ పుట్ట పాండురంగయ్య, చిలువేరు యాదగిరి ల నేతృత్వంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా వర్కాల కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పగిడిమర్రి హరి, ప్రధాన కార్యదర్శిగా చిలక శివ్ కుమార్, కోశాధికారిగా భీమనపల్లి అశోక్, ఉపాధ్యక్షులుగా ఎలగందుల అంజయ్య, పెద్ద బొమ్మ మధుసూదన్, అంజాల విజయ్ కుమార్, ఏవి రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంజి వెంకటరమణ, గంధమల్ల శ్రీనివాస్, ఆవుల రాములు, జాయింట్ సెక్రెటరీలుగా గంగిశెట్టి మల్లేష్, తీగల నరేందర్, రాజేందర్ నాగుల, ప్రచార కార్యదర్శిగా వనం రమణ, కార్యవర్గ సభ్యులుగా ఇడెం యాదగిరి, సిలివేరు జయసింహలను ఎన్నుకున్నారు. అలాగే నియోజకవర్గ మహిళా సంఘం అధ్యక్షురాలిగా




భోగా నీరజను కూడా ఏకగ్రీవంగా నియమించారు. వీరితోపాటు గోల్నాక డివిజన్ అధ్యక్షుడిగా పెద్ద బొమ్మ దామోదర్, కాచిగూడ డివిజన్ అధ్యక్షుడిగా కోట వెంకటేష్, తిలక్ నగర్ అధ్యక్షునిగా సాయిని మూర్తి, పటేల్ నగర్ డివిజన్ అధ్యక్షునిగా గంగిశెట్టి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా బండారు రాజు, బాగ్ అంబర్ పేట డివిజన్ అధ్యక్షునిగా మామిడాల రాజ్ కిరణ్, బర్కత్ పుర డివిజన్ అధ్యక్షుడిగా కైరం కొండ శ్రీకాంత్ లను అధ్యక్షుడు వర్గాల కృష్ణ నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ సంఘం పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. త్వరలోనే సంఘం సభ్యత్వాన్ని కూడా చేపడతామని విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# మేరు జాతి మహిళా ఉద్యమకారులకు ఘన సన్మానం

### రైతులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన భరతక్క, వనజక్కలకు సత్కారం

**వరంగల్, సెప్టెంబర్ 9 (వన్ నేషన్):** ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన నేపథ్యంలో, రైతుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం తమ జీవితాలను పణంగా పెట్టి ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న మేరు జాతి మహిళా





ఉద్యమకారులకు ఘనంగా సన్మానం జరిగింది. ప్రజా ఉద్యమ పోలం సుదర్శన్ రెడ్డి అలియాస్ రామకృష్ణ సతీమణి సింగు చంద్రకళ అలియాస్ భరతక్క, సుదీర్ఘకాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో ప్రజా ఉద్యమాల్లో పనిచేసిన పటేల్ సుధాకర్ రెడ్డి సతీమణి పటేల్ వనజ అలియాస్ కాపురి వనజక్కలను ఈ సందర్భంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మేరు కార్పొరేషన్ చైర్మన్ సంగా వెంకటరాజం, వైస్ చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ, రాష్ట్ర మేరు సంఘం నాయకులు మునగాల రమేష్, మునగాల రాము, జిల్లా నాయకులు రాయబారు సంతోష్ తదితరులు పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంగా వెంకట రాజం మాట్లాడుతూ "మేరు జాతిలో పుట్టి రైతుల హక్కులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం తమ జీవితాలను, కుటుంబాలను సైతం పణంగా పెట్టి ప్రజా ఉద్యమాల్లో పోరాడిన భరతక్క, వనజక్కలు మేరు జాతి మహిళలకు ఆదర్శప్రాయులు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో, ఎందరో ఉద్యమకారుల త్యాగాల స్ఫూర్తితో మేరు జాతి మహిళలు సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావాలి.

చిన్న జనాభా కలిగిన మేరు కులంలో పుట్టిన మహిళలు ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించడం మేరు జాతికి గర్వకారణం. వారి పోరాట స్ఫూర్తిని తెలంగాణలోని మేరు కులస్తులు, ముఖ్యంగా మేరు మహిళలు ఆదర్శంగా తీసుకుని రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి.

భరతక్క, వనజక్కల ప్రజాసేవా స్ఫూర్తి రానున్న తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. వారు ఇకముందు కూడా ప్రజాసేవలో కొనసాగుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, బీసీ వర్గాల సంక్షేమానికి, మేరు జాతి అభివృద్ధికి తమ సేవలను అందించాలి. రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో మరింతగా ఎదిగి రాజకీయ రంగంలో రాణించి చట్టసభల్లో అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తున్నాను.

ఈ సన్మానం కేవలం ఇద్దరు మహిళా ఉద్యమకారులకు చేసిన సత్కారం మాత్రమే కాదు, తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన మేరు జాతి మహిళల పోరాట స్ఫూర్తికి ఇచ్చిన గౌరవం" అని అన్నారు.

మేరు జాతి మహిళల పోరాట పటిమ, త్యాగం, ప్రజాసేవా స్ఫూర్తిని సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల పదవిని శాశ్వతంగా రద్దు చేయాలి



**మోత్కూర్, సెప్టెంబర్ 9 (వన్ నేషన్) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్థవద్ద తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను హేళన చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధు నవీన్ రెడ్డి పదవి కాలాన్ని వెంటనే రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షులు గుండగొని రామచంద్రు గౌడ్ , పిఎసిఎస్ ఛైర్మెన్ పేలపూడి వెంకన్న ,డీసీసీ కార్యదర్శి కూరెళ్ల శ్రీరాములు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి,గడ్డం సోమనర్సయ్య,యూత్ కాంగ్రెస్ జల్లా నాయకులు మందుల సురేష్, మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సూరరం నవీన్, పల్లెర్ల భాస్కర్,చిరుమర్తి యాదయ్య, మండల కాంగ్రెస్ నాయకులు లెంకల వేణు,ఏడ్ల శ్రీను, పురుగుల నర్సిహ్మా, ఎడ్ల భగవంత్, పల్లె భిక్షం, మెంట యాదగిరి,దొండ శ్రీశైలం,జిట్ట లక్ష్మణ్,నోముల రమేష్,ఎలుగు యాదయ్య,గుండా రాములు,పల్లపు సమ్మయ్య,ఆలకుంట్ల నర్సిహ్మా,మీడిదొడ్డి పురుషోత్తం, ముక్కముల నర్సయ్య, ఆలకుంట్ల రాజు,కురిమెటి విక్రమ్,చిప్పలపల్లి గోవర్ధన్,తాటిపాముల మహేందర్ సల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో పదవులు రాని వారు నిరాశ చెందొద్దు, పదవులు వచ్చినా రాకున్నా నేను అందరినీ గుర్తిస్తా

### - త్వరలోనే మండలాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్తతో వన్ టు వన్ మాట్లాడతా - సంగారెడ్డి నియోజకవర్గంలోని 4 మండలాలు, 2 మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశంలో జగ్గారెడ్డి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 9 (వన్ నేషన్) :** సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశం బుధవారం సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో జరిగింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రకటించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా, ఐఎన్‌టీయూసీ,






కాంగ్రెస్ కిసాన్ సెల్‌తో పాటు ఇతర ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల కమిటీలను సైతం ప్రకటించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ పార్టీకి పదవులు వచ్చిన వారు, రాని వారు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలో పదవులు రాని వారు ఎలాంటి నిరాశకు గురికావద్దని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రతి కార్యకర్తను తాను గుర్తిస్తానని జగ్గారెడ్డి అన్నారు. అందరూ కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

### అధికారులతో సమీక్ష సమావేశాలు

సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై త్వరలో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. నాలుగు మండలాలకు చెందిన గెలిచిన, ఓడిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో అధికారుల సమక్షంలో ప్రత్యేక రివ్యూ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. అదేవిధంగా రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులతోనూ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 30 నుంచి నాలుగు రోజుల పాటు వరుసగా సమావేశాలు నిర్వహించి, ప్రతి ఒక్కరితో వన్‌టువన్‌గా మాట్లాడతానని చెప్పారు. ఈ సమావేశాలకు పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను కూడా పిలిచి ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చిస్తామని జగ్గారెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.

# ఫాంహౌస్‌లోనే కుట్ర..

(1వ పేజీ తరువాయి)

పరిస్థితులను ఒకసారి పరిశీలించాలని సీఎం రేవంత్ అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ దూరదృష్టితో ఎలాంటి చర్యలు తీసుకుందో వారికి అర్థమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. ఆ రిజర్వేషన్ల ద్వారా రాష్ట్రపతి వరకు అవకాశం దక్కిందన్నారు. కర్ణాటకలోని ఒక చిన్న గ్రామంలో జన్మించి.. రజాకార్ల దాడుల్లో తండ్రిని కోల్పోయి, కార్మిక నాయకుడిగా రాణించి, జాతీయ స్థాయికి ఎదిగిన నేత మల్లికార్జున ఖర్గే 60 ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్నారని చెప్పారు. 85 ఏళ్ల వయసులోనూ ఈ దేశాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలపై పోరాడుతున్న ఖర్గే.. ఉత్తరాఖండ్‌లో ఒక నిరసన సభలో పాల్గొంటే.. బీజేపీ అనుబంధ సంస్థ అయిన శ్రీరామ్‌సేన సభ్యులు ఆ మైదానంలో శుద్ధికరణ కార్యక్రమం చేపట్టడం అత్యంత హేయమైన చర్య అని రేవంత్ మండిపడ్డారు.

# తాతా మధు, నవీన్‌రెడ్డిపై మండలి ఎథిక్స్ కమిటీ విచారణ షురూ

(1వ పేజీ తరువాయి)

శ్రీనివాస్ తన అభ్యంతరాలను తెలిపారు. తాతా మధు వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా వచ్చినవి కావంటూ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. మరో సభ్యుడు నెల్లికంటి సత్యం మాత్రం దళితవర్గానికి చెందిన స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు.. సీరియస్‌గా తీసుకోవాల్సిన అంశమేనన్నారు. మహిళా సభ్యులపై పోలీసులు వ్యవహరించిన తీరుపైనా విచారణ జరగాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో తాతా మధు, నవీన్ రెడ్డిలపై ఫిర్యాదు చేస్తూ ఇచ్చిన ఆధారాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి వచ్చే సమావేశం నాటికి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు మహేశ్‌గౌడ్ సూచించారు.

# డీఎస్సీపై వైసిపి అసత్య ఆరోపణలు, కుట్రలు మానుకోవాలి

## జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు



**అమరావతి, సెప్టెంబర్ 9 (వన్‌నేషన్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 16 వేల మంది పైగా నిరుద్యోగులు కష్టపడి చదివి పారదర్శకంగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడితే వారి జీవితాల్లో వైసిపి పార్టీ వారు అసత్య ఆరోపణలు కుట్రలు కుతంత్రాలు చేసి అడ్డుకోవాలని చూడటం సరైన విధానం కాదని అత్యంత దుర్మార్గం అని జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు పేర్కొన్నారు. ఈ సమాజానికి విద్యార్థిని విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉన్న ఉపాధ్యాయులపై ఒక తప్పుడు అభియోగం మోపి డీఎస్సీ ప్రక్రియను పద్నాం చేయటమే పనిగా పెట్టుకుంటే చరిత్ర క్షమించదని నరసింహారావు హెచ్చరించారు.

వైసిపి ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరాలు లో ఒక డీఎస్సీ కూడా ఇవ్వకపోగా జాబు కాలండర్ సైతం విడుదల చేయకుండా నిరుద్యోగుల పట్ల వివక్షత చూపిన విషయం నిరుద్యోగులు మర్చిపోలేదని గుర్తు చేశారు. పారదర్శకంగా కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి లోకేష్ మొదట డిఎస్సీ ఇచ్చి రెండో డీఎస్సీకి సంసిద్ధమవుతుంటే ఓర్వలేక ఇప్పుడు డీఎస్సీ పై అబాండాలు వేయటం మానుకోవాలని హితవు పలికారు పారదర్శకంగా ఉద్యోగాలు సాధించిన యువతిపై అవాకులు చవాకులు పేల్చటం సరైనది కాదని నరసింహారావు అన్నారు. మెరిట్ ఆధారంగా పారదర్శకంగా ఎంపికైన ఉపాధ్యాయులను విధి నిర్వహణలో ఉండగానే క్లాస్ రూములోకి చొచ్చుకుపోయి విద్యార్థులు ముందే బెదిరించటం, విద్య బుద్ధులునేర్పే పవిత్ర దేవాలయం లాంటి బడుల్లోకి చొరబడి గురువులను భయాందోళనకు గురి చేస్తూ అవమానించటం వలన సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందని అన్నారు. హైకోర్టు మొట్టికాయలు వేసిన మెగా డీఎస్సీ పై జగన్ వైసీపీ తీరు మారకపోవడం దిగజారుడు రాజకీయమేనని ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులను గౌరవించాలని నరసింహారావు ఆయా వర్గాలకు హితవు పలికారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో అద్దంకి రవీంద్రనాథ్ కే అంకమ్మరావు ఎం శ్రీను తదితరులు ఉన్నారు.

# ఎంపీ వద్దిరాజు ప్రజాకవి కాళోజీకి ఘనంగా నివాళులు




**కొత్తగూడెం, సెప్టెంబర్ 9 (వన్‌నేషన్):** కాళోజీ నారాయణరావు తెలంగాణ యాస,భాష, రచనలు,కవిత్వం ద్వారా ప్రజల గొంతుకను ప్రపంచానికి చాటి చెప్పారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా కొత్తగూడెం తెలంగాణ భవన్ లో బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాళోజీ నిలువెత్తు చిత్రపటానికి ఎంపీ రవిచంద్ర, గులాబీ శ్రేణులు పూలు జల్లి,నిమిషం పాటు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు ప్రజాకవి అని, తెలంగాణ యాసలో ఎన్నో కవితలు రాశారని,తన జీవిత పర్యంతం మానవ హక్కుల కోసం, తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడారన్నారు.ప్రజల న్యాయమైన హక్కుల సాధనకు, సమాజానికి, సాహిత్య రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు.తెలంగాణ ప్రజల భాషకు,యాసకు సాహిత్య రంగానికి కాళోజీ అందించిన సేవలకు గాను తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆ మహనీయుని జయంతి రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి,ఆయన పేరిట పురస్కారాన్ని కూడా ప్రదానం చేసే వారని ఎంపీ వద్దిరాజు తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న మంద సంజీవరెడ్డి

### - మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఘన సన్మానం - మల్లారెడ్డిఆయురారోగ్యాలతో ప్రజలకు మెరుగైన సేవ లు అందించాలని తిరుమల లో ప్రత్యేక ప్రార్థనలు - బీఆర్ఎస్ నేతల శుభాకాంక్షలు



**బోడుప్పల్ /సెప్టెంబర్ 09/వన్ నేషన్ :** కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని మాజీ జెడ్పిటిసి, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి భక్తి శ్రద్ధ లతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షం గా, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.ఘనం గా చామకూర మల్లారెడ్డి జన్మదిన వేడుకలు ఇదే సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కుని బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వ హించాయి. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి స్వయం గా మల్లారెడ్డిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. మల్లా రెడ్డి ఆయురారోగ్యాలతో, పరిపూర్ణ ఉత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, రాజ కీయంగా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించా లని తిరుపతి వెంకన్నను కోరుకున్నట్లు మంద సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్ప ల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, బందారం శ్రీధర్ గౌడ్, యువ నాయకు లు మైసగళ్ళ శ్రీకాంత్ తది తర ముఖ్య నేతలు పాల్గొని ఎమ్మెల్యే మల్లారెడ్డికి జన్మ దిన శుభాకాంక్షలు తెలి పారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు

### ఘనంగా ఆత్మగౌరవ ప్రదర్శన- పాల్గొన్న తుంగతుర్తి రవి



**మేడ్చల్/సెప్టెంబర్ 09/వన్ నేషన్:** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు చేసిన అనుచిత వ్యాఖ్యల ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ నాయక త్వం లో తూంకుంట చౌరస్తా లో భారీ 'ఆత్మగౌరవ ప్రదర్శ న' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ... డీసీసీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్ నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ మరింత బలపడుతోందని కొనియాడారు. పార్టీ శ్రేణుల ను సమన్వయం చేస్తూ, ప్రజాస్వామ్య విలువలను, ఆత్మగౌరవాన్ని పరిరక్షించేం దుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని కించపరిచేలా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహిం చ బోదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులన్నీ ఐక్యంగా పోరాటం సాగిస్తా యని స్పష్టం చేశారు.

**ప్రముఖుల భాగస్వామ్యం:**

ఈ నిరసన ప్రదర్శనలో తోటకూర వజ్రెష్ యాదవ్, తుంగతుర్తి రవితో పాటు మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జల కాంతం, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి పాల్గొన్నా రు.వీరితో పాటు డీసీసీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జలెందర్ రెడ్డి, పీర్జాదిగూడ డివిజన్ అధ్యక్షులు బండి శ్రీరాము లు, నాయకులు రమేష్, నాగేష్, సోమయ్య, రంగన్న, కపిల్, దుర్గ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై ఆత్మగౌరవ ప్రదర్శనను విజయవంతం చేశారు. వివిధ విభాగాల ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మాజీ మేయర్ అజయ్ యాదవ్ డప్పులు కొడుతూ నిరసన

### - తూముకుంటలో హోరెత్తిన డప్పులు.. కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసన ర్యాలీ



**మేడ్చల్/సెప్టెంబర్ 09/వన్ నేషన్:** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డి చేసిన అనుచిత మరియు దురహంకార వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బుధవా రం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో తూముకుంట చౌరస్తా వద్ద భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకంగా 500 డప్పులతో కాంగ్రెస్ శ్రేణులు హోరెత్తించడంతో తూము కుంట ప్రాంతంలో ఒక్కసారి గా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ వినూత్న నిర సన కార్యక్రమంలో బోడుప్ప ల్ మాజీ మేయర్ స్వయం గా డప్పులు వాయిస్తూ ప్రతి పక్ష పార్టీ తీరుపై తన నిరసనను వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తం గా తరలి వచ్చి న కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్త లు పెద్ద సంఖ్య లో పాల్గొని ఎమ్మెల్సీ ల వ్యాఖ్యలకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ప్రజా ప్రతినిధులై ఉండి బాధ్యతా రహితంగా మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతా రని నాయకులు హెచ్చరిం చారు.ఈ సందర్భంగా డప్పులు వాయిస్తూ నిరసన తెలిపిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను గాలి కొదిలేసి,బాధ్యతాయుత మైన పదవుల్లో ఉన్న ఎమ్మెల్సీలు ఇష్టా నుసారం గా మాట్లాడడం వారి అహం కారానికి నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలపై చేసిన అనుచిత వ్యాఖ్యల ను వెంటనే వెనక్కి తీసుకు ని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశా రు. లేదంటే రాబోయే రోజు ల్లో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ప్రజాస్వామ్య యుతంగా ఈ దురహంకార వైఖరిని ఎండగడతా మని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంతో తూముకుంట చౌరస్తా ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోగా, పోలీసులు అప్రమత్తమై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.



Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.